క్లుప్తంగా

డప్పు కళాకారుడికి పింఛన్ అందజేత



గురజాల : వైద్యశాలలో చికిత్స పొందుతున్న డప్పు కళాకారుడికి పింఛన్ అందించారు. మంగళగిరి ఎన్ఆర్ఐ వైద్యశాలలో గుండె ఆపరేషన్ చేయించుకుని చికిత్స పొందుతున్న డప్పు కళాకారుడు గోసు కిషోర్‌కు పింఛన్ గురజాల సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ జె.సీతారామ నాయక్ మంగళవారం ఎన్ఆర్ఐ ఆస్పత్రిలో అందించారు. వైద్యశాలలో చికిత్స పొందుతున్న గోసు కిషోర్ వెల్ఫేర్ అసిస్టెంట్ చేసిన సేవకు హర్షం వ్యక్తం చేశాడు.

19 కేసుల తెలంగాణ మద్యం పట్టివేత



విజయపురిసౌత్: మాచర్ల మండలం ఏకోనాం పేట వద్ద కృష్ణానదిలో పుట్టి ద్వారా తెలంగాణ నుంచి ఆంధ్రాలోకి అక్రమంగా తరలిస్తున్న 19 కేసుల మద్యం బాటిళ్లను స్వాధీన పరుచుకున్నట్లు మాచర్ల రూరల్ సీఐ షేక్ సమీముల్లా తెలిపారు. బుధవారం ఆయన స్థానిక పోలీస్‌స్టేషన్‌లో విలేకర్లతో మాట్లాడారు. ఏకోనాంపేట నుంచి పుట్టిలో తెలంగాణ మద్యం తరలిస్తున్నట్లు సమాచారం రావటంతో ఘటనా స్థలానికి చేరుకొని అక్రమ మద్యాన్ని స్వాధీన పరుచుకున్నట్లు తెలిపారు. మద్యం విలువ రూ.లక్షా 20 వేలు ఉంటుందని చెప్పారు. మద్యం తరలిస్తున్న నూదులు ఆంజనేయులు, దత్తునాయక్‌లను అరెస్ట్ చేసినట్లు పేర్కొన్నారు. సీఐ వెంట విజయపురిసౌత్ ఎస్ఐ పి.అనిల్‌కుమార్‌రెడ్డి, ఏఎస్ఐ మస్తాన్‌వలి, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

విరాళం అందజేత

మాచర్ల: పట్టణంలోని జిల్లా పరిషత్ పూర్వవిద్యార్థి ఎస్‌వీఎస్ నాగరాజు జెడ్పీహెచ్ బాలికోన్నత పాఠశాల ఉపాధ్యాయులుగా పని చేస్తూ పాఠశాల అభివృద్ధికి తన వంతుగా రూ. 10వేలు ఎంఈఓ వేముల నాగయ్య, హెచ్ఎం షేక్ షకీనాలకు బుధవారం అందజేశారు.

మైనర్ అదృశ్యంపై కేసు నమోదు

దాచేపల్లి : మైనర్ బాలిక అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సంధ్యారాణి బుధవారం తెలిపారు. 8వ తరగతి చదువుకుంటున్న మైనర్ బాలిక మంగళవారం ఇంటికి రాకపోవటంతో తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారని, వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఆమె వెల్లడించారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం

కారెంపూడి: మండలంలోని ఒప్పిచర్ల గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన పేద కుటుంబాలకు పిన్నెల్లి వెంకటరామిరెడ్డి (పీవీఆర్) ఫౌండేషన్ ద్వారా ఒక్కో కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సాయాన్ని వైఎస్సార్‌సీపీ మండల యువజన నాయకుడు చిరుమామిళ్ల శ్రీకాంత్ బుధవారం పంపిణీ చేశారు. అంబేపల్లి సుజాత, కండ్లకుంట లక్ష్మమ్మ, దేవర లక్ష్మి కుటుంబాలకు ఆర్థిక సాయాన్ని శ్రీకాంత్ అందించారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీ ఓగూరి రామయ్య, పాలకీర్తి నరేంద్ర, శ్రీను, అంబేపల్లి శివ, లక్ష్మణరావు, మస్తాన్, సుదర్శన్, యాకోబు, మిద్దెపోగు మహేష్, రాజు, జావీదు, లింగప్ప, కోటయ్య, దాసు పాల్గొన్నారు.

ఏపీఎంగా బాధ్యతలు స్వీకరించిన శివకుమార్



దుర్గి: జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు దుర్గి మండల ఇన్‌చార్జి ఏపీఎంగా డి.శివకుమార్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఆయన కారెంపూడి ఏపీఎంగా విధులు నిర్వహిస్తున్నారు. గత కొంత కాలంగా ఖాళీగా ఉన్న స్థానాన్ని జిల్లా అధికారులు భర్తీ చేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఏసూరి సాయి శంకర్ అభినందించారు. ఆయన మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాలలో ఉన్న డ్వాక్రా గ్రూపులకు ప్రభుత్వ పథకాల లబ్ధిని అందేలా కృషి చేయాలన్నారు. శివకుమార్‌ను శాలువాతో సత్కరించారు. ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సలహాలు, సూచనలతో డ్వాక్రా గ్రూపులు అభివృద్ధి పథంలో నడిచే విధంగా పనిచేయాలన్నారు. క్షేత్రస్థాయిలో సీసీల పని తీరును పరిశీలించాలన్నారు. ఆయన వెంట సీసీఎం లక్ష్మీనారాయణ తదితరులున్నారు.

గ్రామాల చెంతకే కార్పొరేట్ వైద్యం

కారెంపూడి: పేద ప్రజల చెంతకు వైద్యాన్ని చేర్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని మాజీ ఎమ్మెల్సీ టీజీవీ కృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని పెదకొదమగుండ్ల గ్రామంలో బుధవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష ఉచిత వైద్య శిబిరంలో మాజీ ఎమ్మెల్సీ పాల్గొని పేదలకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. పేదల ఆరోగ్యం పట్ల ఎంతో శ్రద్ధతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి గ్రామంలో వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లు ఏర్పాటు చేయడంతో పాటు ఫ్యామిలీ డాక్టర్ విధానంతో పాటు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహిస్తూ పేదలకు ఆరోగ్య భద్రత కల్పిస్తున్నారన్నారు. ఇదిలా ఉంటే జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరానికి ప్రజలు అధిక సంఖ్యలో వచ్చారు. మధ్యాహ్నం మూడు గంటలకే 482 మంది వైద్య సేవలు పొందారు. ముందుగా ఓపీ రాయించుకుని తర్వాత బీపీ, షుగర్ లాంటి పరీక్షలు చేయించుకుని ఆ తర్వాత వారి అనారోగ్య సమస్యల ప్రకారం స్పెషలిస్ట్ డాక్టర్ల వద్ద చూపించుకున్నారు. డాక్టర్ రాసిన మందులను తీసుకుని సంతృప్తిగా ఇంటికెళ్లారు. డాక్టర్ బి.దుర్గారావు, డాక్టర్ విజయానాయక్, శ్వాసకోశ వ్యాధి నిపుణులు డాక్టర్ కె.శివరామకృష్ణ, జనరల్ సర్జన్ డాక్టర్ బి.వెంకటేశ్వరరావు వైద్య సేవలందించారు. గురజాల డివిజన్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కె.మురళీకృష్ణ వైద్య శిబిరాన్ని పర్యవేక్షించారు. కంటి సమస్యలున్న వారికి ఆప్తమాలజీ ఆఫీసర్ బి.సుధీర్, సిబ్బంది కంటి పరీక్షలు నిర్వహించారు. శిబిరంలో అంగన్‌వాడీలు పౌష్టికాహార స్టాల్‌ను ఏర్పాటు చేసి పోషకాహారంపై అవగాహన కల్పించారు. శిబిరంలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, గ్రామ సచివాలయ, పంచాయతీ ఉద్యోగులు, ఆశా అంగన్‌వాడీ టీచర్లు, 104, 108 సిబ్బంది సేవలందించారు. వైద్య శిబిరం ప్రారంభ కార్యక్రమంలో ఎంపీపీ మేకల శారదాశ్రీనివాస రెడ్డి, జెడ్పీటీసీ షేక్ షఫీ, గ్రామ సర్పంచ్ మాదాసు శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ అల్లు వెంకటేశ్వరరెడ్డి, గ్రామ సచివాలయాల మండల కన్వీనర్ అల్లు వెంకటేశ్వరరెడ్డి, తహసీల్దార్ జి శ్రీనివాసయాదవ్, ఈఓపీఆర్డీ పి.సత్యప్రసాద్ పాల్గొన్నారు.

ఆరోగ్యాంధ్రప్రదేశ్ సాధనే సీఎం జగన్ లక్ష్యం

వెల్దుర్తి: రాష్ట్రంలో ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం చేపట్టిందని ఎంపీపీ చింతా శివరామయ్య అన్నారు. బుధవారం మండలంలోని గుండ్లపాడు సచివాలయం పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఎంపీపీ చింతా శివరామయ్య ప్రారంభించి మాట్లాడారు. సీఎం జగన్ ఆంధ్రప్రదేశ్‌ను ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దేందుకు అడుగులు ముందుకు వేస్తున్నారన్నారు. ఐదు దశల్లో వివిధ కార్యక్రమాలు నిర్వహించి అనారోగ్యానికి గురైన వారిని ఆరోగ్యవంతుల్ని చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గ్రామంలోని ప్రతి ఇంటినీ ఆరోగ్య సిబ్బంది, ఆశా వర్కర్లు, వలంటీర్లు జల్లెడ పట్టి వారి సురక్ష యాప్‌లో నమోదు చేశారన్నారు. శిబిరంలో 328 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా 212 మంది మహిళలు, 116 మంది పురుషులు ఉన్నారు. ముగ్గురు రిఫరల్, ఏడు రకాల పరీక్షలను ఉచితంగా నిర్వహించి వారికి ఇంటి వద్దనే మందులు అందించేలా చర్యలు చేపడుతున్నామన్నారు. ప్రజలకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా కార్డులను, మందులు అందజేస్తున్నామన్నారు. ఈ కార్డు ద్వారా ఆరోగ్య శ్రీ నెట్‌వర్క్ పరిధిలోని రూ. 5లక్షల వరకు ఉచిత వైద్యం అందించబడుతుందని ప్రభుత్వ విప్ పీఆర్కే వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తోట నారాయణ, మాజీ సర్పంచ్ తోట ఆంజనేయులు, ఎంపీడీఓ డి.ప్రసాద్, తహసీల్దార్ కోటేశ్వరరావు, డీటీ రాజశేఖర్ నాయక్, వైద్యాధికారి శ్రీరామ్, థెరిస్సా, కేపీ చారి, నిజాముద్దీన్, ఈఓపీఆర్‌డి మకట్‌లాల్, ఏఎన్ఎంలు, సచివాలయ సిబ్బంది, ఆశా వర్కర్లు, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలందరికీ ఆధునిక వైద్యం

విజయపురిసౌత్: ప్రజలందరికి ఆధునిక వైద్యం అందించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని మాచర్ల ఎంపీపీ బూడిద శ్రీనివాసరావు అన్నారు. బుధవారం మాచర్ల మండలం నాగులవరం గ్రామంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఆసుపత్రుల్లో సరైన మందులు, సౌకర్యాలు లేక ఇబ్బందులు పడ్డారన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన తరువాత ఆసుపత్రులను అభివృద్ధి చేయటంతో పాటు మౌలిక వసతులు కల్పించారన్నారు. పలు పథకాల ద్వారా పేదలకు వైద్యాన్ని చేరువ చేశారన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందన్నారు. అనంతరం రోగులకు మందులతో కూడిన కిట్ బ్యాగులను అందజేశారు. ఆ తరువాత అంగన్‌వాడీ సిబ్బంది ఏర్పాటు చేసిన పౌష్టికాహారం స్టాల్స్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాచర్ల ఎంపీడీవో సరోజినిదేవి, జెడ్పీటీసీ మల్లుస్వామి, ఉమ్మడి గుంటూరు జిల్లా గొర్రెల పెంపకందారుల యూనియన్ చైర్మన్ బూడిద సైదులు, సర్పంచ్ గోగిరెడ్డి వెంకట్రావమ్మ వెంకటేశ్వరరెడ్డి, ఉప సర్పంచ్ వస్త్రపురి నర్సయ్య, ఈవో కోటేశ్వరావు, డాక్టర్ శివలీల, పంచాయతీ కార్యదర్శి దస్తగిరి, సచివాలయ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, వలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

మాచవరం: ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా సీఎం జగన్ మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పనిచేస్తుందని మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ దారం లక్ష్మిరెడ్డి అన్నారు. మండలంలోని తురకపాలెం గ్రామ సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా చేపట్టినట్లు చెప్పారు. మెడికల్ క్యాంపులకు విశేష స్పందన లభిస్తున్నట్లు తెలిపారు. 316 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేసినట్లు పీహెచ్‌సీ వైద్యాధికారులు ఎస్.ఎస్.చక్రవర్తి, డాక్టర్ ప్రసాదరావు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ షేక్ అల్లాభక్షు, జెడ్పీటీసీ శివాయాదవ్, ఎంపీడీఓ యు.వరప్రసాద్, ఈఓపీఆర్‌డీ వెంగళరావు, వైస్ ఎంపీపీ నన్నేషైదా, వైద్యులు అన్వేష్, చంద్రహాసిత, పీహెచ్‌సీ వైద్య సిబ్బంది, ఆశావర్కర్లు, వలంటీర్లు పాల్గొన్నారు.



ఆరోగ్య సురక్ష శిబిరంలో పేర్లు నమోదు చేయించుకుంటున్న ప్రజలు

జగనన్న ఆరోగ్య సురక్షతో పేద ప్రజలకు మేలు

దుర్గి: జగనన్న ప్రభుత్వం చేపట్టిన ఆరోగ్య సురక్ష కార్యక్రమంతో పేద ప్రజలకు ఎంతో లబ్ధి చేకూరిందని పలువురు ప్రజా ప్రతినిధులు పేర్కొన్నారు. మండల కేంద్రం దుర్గిలో బుధవారం మెయిన్ రోడ్డులోని ఎంపీపీ స్కూల్‌లో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డు చైర్మన్ వెలిదండి గోపాల్ మాట్లాడుతూ సీఎం జగన్ పేద ప్రజల ఆరోగ్యం పట్ల శ్రద్ధతో ఈ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఎంపీపీ ఏసూరి సాయి శంకర్ మాట్లాడుతూ మండలం పరిధిలో ఇప్పటి వరకు మొత్తం తొమ్మిది వైద్య శిబిరాలను విజయవంతంగా నిర్వహించటం పట్ల వివిధ శాఖలకు చెందిన అధికారులను, సిబ్బందిని వైద్యులను అభినందించారు. ఉదయం 9గంటల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు వైద్య శిబిరానికి హాజరయ్యారు. సర్పంచ్ రాయపాటి మాణిక్యం ఏర్పాట్లను పర్యవేక్షించారు. వివిధ విభాగాలకు చెందిన స్పెషలిస్టు వైద్యులు పరీక్షలు నిర్వహించిన తీరు పట్ల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు. ఊరిబండి అంజయ్య, ఎంపీటీసీలు కటకం గోపాల్, నక్కనబోయిన కొండలు, వైఎస్సార్‌సీపీ నాయకులు కటకం చిన వెంకటయ్య, చెన్నుపాటి సీతారామయ్య, తోటకూర వెంకటేశ్వర్లు, జంగా కొండలు, బత్తుల శ్రీను, యకటీల శ్రీను, వైద్యులు, పంచాయతీ సెక్రటరీ టీ శివకుమార్, కృష్ణ, సచివాలయ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, ఐసీడీఎస్ సిబ్బంది, వలంటీర్లు న్నారు.

జగనన్న సురక్షకు విశేష స్పందన



దాచేపల్లి : మండలంలోని పొందుగలలో జగనన్న సురక్ష వైద్య శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఎంపీపీ కటకం జయశ్రీ, జెడ్పీటీసీ మూలగొండ్ల ప్రకాష్‌రెడ్డి, సర్పంచ్ షేక్ జరీనా ఇమాంవలి ప్రారంభించారు. డాక్టర్ అమూల్య ఆధ్వర్యంలో వైద్య బృందం రోగులకు వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి ఉచితంగా మందులను అందజేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం కాపాడేందుకు ఈ శిబిరాలను నిర్వహిస్తోందని, ప్రజల ఆరోగ్యం ప్రభుత్వం బాధ్యతగా తీసుకుందని ఎంపీపీ జయశ్రీ అన్నారు. ప్రజలు పాల్గొని ఉచితంగా వైద్య సేవలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ తండా అబ్దుల్‌సత్తార్, ఎంపీడీవో శోభారాణి, ఎంపీటీసీ ఆకూరి వెంకట రెడ్డి, స్థానికులు ఆవుల సైదులు, తండా జిలానీ, ముడి విక్టర్‌పాల్, ముత్యం చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అనారోగ్య సమస్యల ప్రకారం సంబంధిత స్పెషలిస్ట్ డాక్టర్ల వద్దకు పంపుతున్న వైద్య సిబ్బంది



రోగికి మందులు రాస్తున్న డాక్టర్ శివ రామకృష్ణ



కంటి పరీక్షలు చేస్తున్న సుధీర్, సిబ్బంది

జగనన్న ఆరోగ్య సురక్ష... ప్రజలకు వరం

రెంటచింతల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన జగనన్న ఆరోగ్య సురక్ష రాష్ట్ర ప్రజలందరికి ఒక వరమని ఎంపీపీ దాసరి చౌడేశ్వరి అన్నారు. బుధవారం ఆమె మండలంలోని రెంటాల గ్రామంలో సర్పంచ్ కోటమ్మ అధ్యక్షతన నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆమె అధికారులతో కలిసి ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రంలోని ప్రజలకు సంక్షేమంతో పాటు సంపూర్ణమైన ఆరోగ్యం అందించేందుకు ముఖ్యమంత్రి ఇప్పటికే మారుమూల పల్లెల్లో సైతం విలేజ్ హెల్త్ క్లినిక్‌లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మొత్తం 391 మందికి పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేసినట్లు మెడికల్ ఆఫీసర్ నర్రా కృష్ణారెడ్డి తెలిపారు. సర్పంచ్ కోటమ్మ, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు నవులూరి భాస్కర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గొట్టం బ్రహ్మారెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ పమ్మిసీతారామిరెడ్డి, దుర్గి మార్కెట్ యార్డు డైరెక్టర్ వెన్నా వెంకటేశ్వరరెడ్డి, ఈఓపీఆర్డీ అనంత కోటేశ్వరరావు, వైఎస్సార్ సీపీ నాయకులు పాతపాటి పిచ్చిరెడ్డి, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షేమ ఫలాలు వివరిస్తూ...సమస్యలు పరిష్కరిస్తూ...



మిట్టగుడిపాడు గడప గడపకు మన ప్రభుత్వంలో ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

రెంటచింతల: రాష్ట్రంలో ప్రభుత్వం ద్వారా ప్రజలకు అందిస్తున్న సంక్షేమ ఫలాలు వివరిస్తూ...వారి సమస్యలు తెలుకుని వెంటనే పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని తలపెట్టినట్లు ప్రభుత్వ విప్, పల్నాడు జిల్లా అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. 44 వ సచివాలయ పరిధిలో 180వ రోజు బుధవారం మండలంలోని మిట్టగుడిపాడు గ్రామంలో పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పర్యటించి ప్రభుత్వ సంక్షేమ పథకాల బుక్‌లెట్లను పంపిణీ చేస్తూ ప్రతి గడపకు వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్నాయా.. ఇంకా ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. దేశ చరిత్రలో ఒకేసారి 32 లక్షల మంది అక్కచెల్లెమ్మలకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేసిన ఘనత సీఎం జగనన్నకే దక్కిందన్నారు. సంక్షేమ పథకాలతో సీఎం జగన్ సమాజంలో విప్లవాత్మకమైన మార్పుకు శ్రీకారం చుట్టారన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా రాష్ట్రంలో సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రజల వద్దకే ప్రభుత్వ పాలన తీసుకువచ్చి మహాత్మా గాంధీ కలలను నిజం చేశారన్నారు. మధ్యవర్తులు, దళారుల ప్రమేయం లేకుండా ప్రభుత్వం నేరుగా ప్రజలకు సంక్షేమ పథకాలను అందించడంతో వారు చూపుతున్న ఆదరాభిమానాలు వెలకట్టలేనివన్నారు. గ్రామంలోని ఒక్కొక్క కుటుంబానికి ఏపీ సంక్షేమ పథకం ద్వారా ఎంత మేర లబ్ధి చేకూరిందో వివరించారు. సీఎం జగన్‌కు 2024లో జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో మీ చల్లని ఆశీస్సులు అందించాలని కోరారు. ముందుగా దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇన్‌చార్జి సర్పంచ్ గొట్టం వెంకటేశ్వరరెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్ కొంతిరెడ్డి నర్సిరెడ్డి, పీఆర్‌డీఈ పాశం శ్రీనివాస రెడ్డి, ఎంపీపీ దాసరి చౌడేశ్వరి, మండల పార్టీ అధ్యక్షుడు గొట్టం చిన బ్రహ్మారెడ్డి, మాజీ సర్పంచ్ జినుగు లచ్చయ్య, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు నవులూరి భాస్కర్ రెడ్డి, జేసీఎస్ పల్నాడు జిల్లా కోఆర్డినేటర్ మోర్తల ఉమ, సత్రశాల ట్రస్ట్‌బోర్డు చైర్మన్ బొద్దూరి బ్రహ్మారెడ్డి, పార్టీ నాయకులు పమ్మి సీతారామిరెడ్డి, గొట్టం భాస్కర్‌రెడ్డి, దోర్నాల బంగారురెడ్డి, ఓర్సు కాశయ్య, తుమ్మా ఇన్నారెడ్డి, సోము శివారెడ్డి, వట్టి వెంకటేశ్వరరెడ్డి, ఓర్సు కృష్ణ, ఎం.మరియదాసు, తురకా శ్రీను, జినుగు కోటేశ్వరరావు, ఆవుల మల్లయ్య, వడితే బుడ్డసైదా పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాలలో ఆకస్మిక తనిఖీ



యూరియా నిల్వలను పరిశీలిస్తున్న విజిలెన్స్ ఎన్‌ఫోర్సుమెంట్ అధికారులు

గురజాల : యూరియాను అధిక ధరలకు విక్రయిస్తే దుకాణదారులపై చర్యలు తప్పవని విజిలెన్సు ఎన్‌ఫోర్సుమెంట్ అధికారి ఎన్ రామచంద్రారెడ్డి హెచ్చరించారు. మండల పరిధిలోని చర్లగుడిపాడు గ్రామంలో ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో గల అమర్నాధ్ ట్రేడర్స్‌లో యూరియాను అధిక ధరలకు విక్రయిస్తున్నారన్న సమాచారంతో 6ఏ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. 260 బస్తాల యూరియాను సీజ్ చేసినట్లు , స్టాక్ రిజిస్టర్‌లో సమాచారం సరిగ్గా లేదన్నారు. విజిలెన్స్ వ్యవసాయాధికారి కె.రమణ కుమార్, మండల వ్యవసాయాధికారిణి ఎం సంధ్యారాణీ, వీఆర్వో ముత్తయ్య, సిబ్బంది ఆదినారాయణ, నాగరాజు తదితరులున్నారు.

అల్లా ఆశీస్సులు అందరిపై ఉండాలి



గురజాల : అల్లా ఆశీస్సులు అందరిపై ఉండాలని వైఎస్సార్ సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి యెనుముల మురళీధర్‌రెడ్డి అన్నారు. నగర పంచాయతీ పరిధిలోని చిన్న మసీదులో గల కాలేషా వలి దర్గా ఉరుసు ఉత్సవాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మురళీధర్‌రెడ్డి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రకమం ప్రారంభించారు. మురళీధర్ రెడ్డిని ముస్లిం సోదరులు దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ వైస్ చైర్ పర్సన్ షేక్ బడేజానీ, షేక్ హుస్సేన్, నాగులుమీరా, షేక్ నాసర్‌సైదా, కో ఆప్షన్ సభ్యుడు షేక్ పీర్ అహ్మద్, మీర్జా తదితరులున్నారు.

జిల్లా స్థాయిలో ఉత్తమ సేవలకు పురస్కారం



వాసవి క్లబ్ మాచర్ల చెన్నకేశవ అధ్యక్షుడు ఓరుగంటి చెన్నకేశవరావును సన్మానిస్తున్న సభ్యులు

మాచర్ల: ప్రపంచస్థాయిలో వాసవి క్లబ్ మూడు దశాబ్దాలుగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ పేద, మధ్య తరగతి వారికి తమ వంతు సహాయ సహకారాలందిస్తుందని వాసవి క్లబ్ మాచర్ల చెన్నకేశవ వ్యవస్థాపక అధ్యక్షులు తిరివీధి వెంకట నాగేశ్వరరావు అన్నారు. బుధవారం పట్టణంలోని కేసీపీ ఆవరణలో జరిగిన సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. పల్నాడు జిల్లా స్థాయిలో లక్షల రూపాయలతో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించిన అధ్యక్షుడు ఓరుగంటి చెన్నకేశవరావుకు జిల్లా ఉత్తమ అధ్యక్షుడుగా అవార్డు రావటం సంతోషకరమన్నారు. జోన్ చైర్మన్ మేడం నాగేశ్వరరావు మాట్లాడుతూ చెన్నకేశవరావు తనదైన శైలిలో రూ. 5లక్షలతో 110 మంది కాళ్ళు లేని వారికి ప్లాస్టిక్ కాళ్ళు అందజేయటం, మాచర్లలో 100 సేవా కార్యక్రమాలు చేయటం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా చెన్నకేశవరావును శాలువాతో సభ్యులు సత్కరించారు. కార్యక్రమంలో అధ్యక్షురాలు మేడా వెంకట లక్ష్మి, సెక్రటరీ పందిరి నరసింహారావు, కోశాధికారి ముప్పవరపు నాగార్జున, జాయింట్ సెక్రటరీ బచ్చు రాజ్ కుమార్, చుండూరు సత్యనారాయణ, పరిటాల ధనలక్ష్మి, నేరెళ్ళ నాగేశ్వరరావు, బొగ్గవరపు సామ్రాజ్యం, పద్మ, రమాదేవి తదితరులున్నారు.

రక్తదానం చేయండి.. ప్రాణాలు కాపాడండి



న్యూటన్స్ కళాశాలలో రక్తదానం చేస్తున్న విద్యార్థులు, సభ్యులు, అధ్యాపకులు

మాచర్లరూరల్: అత్యవసర సమయాల్లో సకాలంలో రక్తం అందక ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని, ప్రాణాలు కాపాడేందుకు రక్తదానం ఎంతో అవసరమని న్యూటన్స్ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూట్ కరస్పాండెంట్ జున్నా శ్రీనివాసరెడ్డి కోరారు. బుధ వారం న్యూటన్స్ కళాశాలలో లయన్స్ క్లబ్ నేతృత్వంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ సంవత్సరంలో రెండుసార్లు రక్తదానం చేయాలని, అలా చేయటం వలన ఆరోగ్యంతో పాటు, ఇతరులకు సహాయం చేసినవారవుతారని చెప్పారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయి మార్కొండారెడ్డి, ప్రభుత్వ వైద్యశాలల వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ కొండవీటి రామకోటయ్య, లయన్స్ క్లబ్ అధ్యక్షులు విడేల శ్రీనివాసరావు, సభ్యులు చుండూరు వెంకటేశ్వర్లు, కోటిరెడ్డి, తుమ్మేపల్లి అంక ప్రకాష్, ప్రిన్సిపాల్ జగదీష్‌రెడ్డి, అధ్యాపకులు, హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్లు పాల్గొన్నారు.

పొందుగలను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం



సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టిన షేక్ జరీనా ఇమాంవలిని సన్మానిస్తున్న దృశ్యం

దాచేపల్లి : వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమం ప్రజలకు అందిస్తామని సర్పంచ్ షేక్ జరీనాఇమాంవలి అన్నారు. మండలంలోని పొందుగల గ్రామ సర్పంచ్‌గా బుధవారం ఆమె బాధ్యతలు స్వీకరించారు. ఎంపీడీవో శోభారాణి జరీనాఇమాంవలితో ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి సహకారంతో పొందుగలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆదర్శంగా నిలుపుతామన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్న పథకాల ద్వారా నిరుపేదలు ఆర్థికంగా బలోపేతం అయ్యేలా పనిచేస్తానన్నారు. గ్రామంలోని ప్రతి ఇంటికి సురక్షితమైన తాగునీరు అందించేందుకు పైపులైన్లు నిర్మిస్తున్నామని, నిరుపేదలకు ఇంటి పట్టాలు పంపిణీ చేస్తామని చెప్పారు. సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టిన జరీనాఇమాంవలిని జెడ్పీటీసీ మూలగొండ్ల ప్రకాష్‌రెడ్డి, ఎంపీపీ కటకం జయశ్రీ, జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యుడు మందపాటి రమేష్‌రెడ్డి, వైస్ ఎంపీపీ తండా అబ్దుల్‌సత్తార్, ఎంపీటీసీ ఆకూరి వెంకట రెడ్డి తదితరులు సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తండా బుడేసా, పార్టీ కన్వీనర్ తండా అజీజ్, స్థానికులు బొజ్జా ఆదినారాయణ, తండా జిలానీ, ఆవుల సైదులు, ముత్యం చెన్నారెడ్డి, బంకు రసూల్, తండా జానీ, డీలర్ బడేసా, ముడి విక్టర్‌పాల్, ముడి జయ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి ఆటల పోటీలకు గురుకుల విద్యార్థినులు



విజయపురిసౌత్: స్థానిక డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల కళాశాల విద్యార్థినులు చిలుకలూరిపేటలోని ఏఎంజీ హైస్కూల్‌లో ఈ నెల 9న జరిగిన ఉమ్మడి జిల్లా బాలికల హ్యాండ్‌బాల్ అండర్-19 విభాగంలో పి.రజిని, బాలికల నెట్‌బాల్ అండర్-19 విభాగంలో నెర్లిన్, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ మేరిమంజుల బుధవారం తెలిపారు. అలాగే జూడో అండర్-17 విభాగంలో సంధ్య, లాస్య, జూడో అండర్-19 విభాగంలో మహేశ్వరి, ప్రియాంక, దీపిక, పుష్పలత రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికై నట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికై న విద్యార్థులను ప్రిన్సిపాల్ మేరి మంజుల, వైస్ ప్రిన్సిపాల్ రాజ్యలక్ష్మి, పీడీ మహబూబీ, పీఈటీ నసీమ, ఉపాధ్యాయినులు చెంచులక్ష్మి, పుష్పలత అభినందించారు.

మంచినీటి సరఫరాకు అంతరాయం

మాచర్ల: పట్టణంలోని మంచినీటి సరఫరా చేసే వ్యాక్యూమ్ మోటార్ మరమ్మతులకు గురి కావటంతో మాచర్ల పురపాలక సంఘ ప్రజలకు మంచినీటి సరఫరా బుధవారం రాత్రి నుంచి శుక్రవారం ఉదయం వరకు ఉండదని కమిషనర్ ఈవీ రమణబాబు తెలిపారు. మరమ్మతులకు చర్యలు తీసుకుంటున్నామని, గురువారం రాత్రికి పూర్తవుతాయని, శుక్రవారం ఉదయం నుంచి మంచినీటి సరఫరా చేస్తామని ప్రజలు పురపాలక సంఘానికి సహకరించాలని ఆయన కోరారు.